:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: **(20.09.2020)**

పల్లవి : నందగోపనందనుండే నాటి బాలుడు
ఇందు నేడే రేపల్లె నేచి పెరిగెను ॥నంద॥

చరణం : పువ్వువంటి లేత మఱ్ఱియాకు పొత్తి బవళించనేర్చె
యెవ్వడో కాని తొల్లియీ బాలుడు
ముమ్వంక వేదములను ముద్దుమాటలాడనేర్చె
యెవ్వరూ గొంత నేర్ప నేటికే వీనికి ॥నంద॥

చరణం : తప్పుటడుగు లిడగనేర్చె ధరణియందు నాకసమున
నెప్పుగా రసాతలమున నొంటి తొల్లియే
రెప్పలెత్తి చోడనేర్చె రేసీ జెంద్రునందు పగలు
గొప్పసూర్యునందు నింక గొత్త నేర్పనేటికే ॥నంద॥

చరణం : మంచివెన్నబువ్వ లిపుడు మలసి యారగించనేర్చె
నంచితముగ శ్రీవేంకటాద్రిమీదను
యెంచి యప్పలప్పలనుచుయెనసి కాగిలించనేర్చె
దించరాని వురముమీద దివ్యకాంతను ॥నంద॥

- - -